

## ఎమ్మెల్యే నిధుల ద్వారా మంజూరైన ఇండ్ల పత్రాలు పంపిణీ. సునీత లక్ష్మారెడ్డి

**ప్రజాస్వరం జూన్ 01**

మాసాయిపేట మండల కేంద్రంలో ఎమ్మెల్యే నిధుల ద్వారా నూతన భవనాల మంజూరు పత్రాలను సోమవారం నాడు మాసాయిపేట మండల కేంద్రంలోని లబ్ధిదారులకు అందజేసిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అనంతరం ఇప్పటికే పూర్తయిన పలు ఇందిరమ్మ భవనాలలో రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేసి ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన అవకాశాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే మాసాయిపేట మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపించేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు బిఆర్ఎస్ మాసాయిపేట అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి తో పాటు సీనియర్ నాయకులలు మాసాయిపేట సర్పంచ్ వీరన్న గారి కృష్ణారెడ్డి, మరియు వివిధ గ్రామ బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు సర్పంచ్లు కార్యకర్తలు భారీగా పాల్గొనగా ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు మరియు వివిధ ప్రభుత్వ శాఖల సంబంధించిన ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.

## మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్‌ను కలిసిన నూతన కమిషనర్ నవీన్....

**మెదక్ జూన్ 01 (ప్రజా స్వరం)**



మెదక్ నూతన మున్సిపల్ కమిషనర్ నవీన్ సోమవారం మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిపాలన, పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు తదితర అంశాలపై పరస్పరం చర్చించుకున్నారు. నూతన బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ నవీన్ కు వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేసి, మెదక్ పట్టణ అభివృద్ధికి కలిసి పని చేయాలని ఆకాంక్షించారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పారిశుద్ధ్య సేవలు అందించేందుకు సమన్వయంతో కృషి చేయాలని అభిప్రాయపడ్డారు.

## ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కు ఫైన్.....

**మెదక్ జూన్ 01 (ప్రజా స్వరం)**



మెదక్ జిల్లా పోలీసు కార్యాలయం వద్ద హవేలీ ఘనపూర్ ఎస్ఐ సత్యనారాయణ వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయం నుంచి వస్తున్న ఏఅర్ హెడ్ కానిస్టేబుల్ యాదగిరి హెల్మెట్ లేకుండా టూవీలర్ పై వెళుతున్నందున అతన్ని ఆపి ఫైన్ వేసినట్లు ఎస్సై తెలిపారు. నిబంధనలు ఎవరైనా ఒకటే అని ఎవరు నిబంధనలు పాటించకున్న సరే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ సందర్భంగా వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాబాపూర్‌లో ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు

**నిజామాబాద్ జిల్లా, జూన్ 01(ప్రజా స్వరం) :**

భీంగల్ మండలం బాబాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎం.ఏ. సమీర్, ఉప సర్పంచ్ మంద గోవర్ధన్ హాజరై లబ్ధిదారులకు గృహప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు షబ్బీర్ తదితరులు మాట్లాడుతూ, తమ సొంతింటి కలను నిజం చేసినందుకు సంతోషం వ్యక్తం చేశారు. తమకు అండగా నిలిచిన బాల్కొండ కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే, నిరుపేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




# రాంకీ చెత్త డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం చూపండి

# ప్రజావాణిలో కార్మిక సంఘాల ఫిర్యాదు

**జవహర్ నగర్, జూన్ 1, (ప్రజాస్వరం):**

జవహర్ నగర్, ధమ్మాయిగూడ, కీసర, యాప్రాల్, కాప్రా, ఘట్ కేసర్ తదితర ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలను, వారి ఆరోగ్యాలను దెబ్బతీస్తున్న రాంకీ చెత్త డంపింగ్ యార్డు శాశ్వత, శాస్త్రీయ పరిష్కార మార్గం చూపాలని డిమాండ్ చేస్తూ ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కార్యదర్శి షేక్ షావలి, టి.యు.సి.ఐ.రాష్ట్ర సహాయ కార్యదర్శి వి.ప్రవీణ్, ఏ.ఐ.ఎఫ్.టి.యు. రాష్ట్ర అధ్యక్షుడు వై.మల్లేష్ సోమవారం మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం, ప్రజావాణిలో వినతి పత్రాన్ని సమర్పించారు.జవహర్ నగర్ పరిధిలో గల రాంకీ ఎన్విరో ఇంజనీర్స్ లిమిటెడ్ డంపింగ్ యార్డు సుమారు 390 ఎకరాల్లో విస్తరించి ఉందని, 2009 లో జీహెచ్ఎంసీతో ఒప్పందం చేసుకునేటప్పుడు జీహెచ్ఎంసీ పరిధిలోని వ్యర్థాలనే తరలించాలనే నిభందన ఉండేదని గుర్తు చేశారు. కానీ గ్రేటర్ తో పాటు శివారు ప్రాంతాల నుంచి కూడ చెత్తను తరలించడం వలన 390 ఎకరాలలో నేడు 95 శాతం చెత్తతో నిండిపోయిందని అన్నారు. తద్వారా ప్రపంచంలోనే అతి పెద్ద 4 వ ప్రమాదకరమైన కాలుష్య ప్రాంతంగా తయారయిందని పేర్కొన్నారు. డంపింగ్ యార్డు చుట్టుపక్కల గల లక్షలాది మంది ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలకు గురౌతున్నారని కలేక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. 10 సంవత్సరాల కిందట జవహర్ నగర్ ప్రజా హక్కుల పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు, జవహర్ నగర్ ప్రాంతాల ప్రజలతో పాటు వివిధ భాదిత ప్రాంతాల ప్రజానీకం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తే అప్పటి ప్రభుత్వం ప్రజా ఆందోళనలకు దిగివచ్చి, యార్డు నుండి వెదజల్లే దుర్వాసనలు అరికట్టడానికి క్యాపింగ్ లాంటి కొన్నిచర్యలు చేపట్టిందని, నగరానికి నాలుగు వైపుల కొత్త డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయాలనే నిర్ణయంలో బాగంగా ఖానాపూర్ లోని తలకొండపల్లి, రంగారెడ్డిలో 42 ఎకరాలు, లక్డారంలోని పటాన్ చెరుసంగారెడ్డిలో 100 ఎకరాలు, దుండిగల్లోని మేడ్చల్ లో 85 ఎకరాలు, మల్కాపూర్ లోని చౌటుప్పల్ యాదాద్రిలో 200 ఎకరాలు కేటాయించారు కానీ, అక్కడి స్థానిక ప్రజానీకం, ప్రతినిధులు అడ్డుకోవడంతో భూమి బదలాయింపు పక్రియ ఆగిపోయిందని అన్నారు. ఇటీవల స్థానిక మేడ్చల్ ఎం.పి.,ఎమ్మెల్యే రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు అనే పేరుతో గుట్టు చప్పుడు కాకుండా ప్రజా అభిప్రాయ సేకరణ జరిపారని, దీనిపై రాజకీయ పార్టీలకు, ప్రజాసంఘాలకు,




ప్రజలకు అనేక సందేహాలు, అనుమానాలు ఉన్నాయని అన్నారు. డంపింగ్ యార్డు పరిష్కారం కొరకు ఏర్పాటు చేసిన అనధికార అఖిల పక్షంలో స్థానిక వామపక్ష, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజలను విస్మరించారని ఎండగట్టారు. అన్నారు.ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన వెంటనే స్పందించాలని సూచించారు. నగరంలోని ఏ ప్రాంత ప్రజలకు, ప్రజాప్రతినిధులకు ఇబ్బందులు లేకుండా శాస్త్రీయమైన పద్ధతిలో డంపింగ్ యార్డు సమస్య పరిష్కారానికై భుత్వమే అధికార పూర్వకంగా స్థానిక ఎం.పి., ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మరోసారి సమగ్రంగా అఖిలపక్షాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.







# బాంబు స్క్వాడ్ విస్తృత తనిఖీలు

**మెదక్ జూన్ 01 (ప్రజా స్వరం)**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా మెదక్ పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు డీఎస్పీ ఏఆర్ రంగనాథ్ ఆధ్వర్యంలో సోమవారం మెదక్ బస్టాండ్, రైల్వే స్టేషన్, జిల్లా కలెక్టరేట్ లో బాంబు స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించారు. స్నిఫర్ డాగ్ 'సింబ' సహాయంతో ప్రాంగణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ తనిఖీల్లో ఎస్సై రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, కానిస్టేబుళ్లు నర్సింలు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.







EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502036. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502036,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2007/18184, CELL : 8008609999